




# కరపత్రం

SINCE 2014

మంగళవారం మే 06 2025 | సంపుటి :0 | సంచిక :203 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


- రోడ్డు కనెక్టివిటీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- రూ.3,900 కోట్ల విలువైన పనులకు ప్రారంభం
- నీటి సంరక్షణ పథకాలతో రైతులకు మేలు
- ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి
- కాగజ్‌నగర్ వేదికగా కేంద్రమంత్రినితిన్ గడ్కరీ



## తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

తెలంగాణలో రోడ్ల అభివృద్ధి బాధ్యత తనదని..అయితే నీటి సంరోణ ద్వారా భవిష్యత్ తరాలకు మనం నీటి నిల్వలు అందించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బాధ్యతను స్వీకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి గడ్కరీ కోరారు. విదర్భ ప్రాంతంలో నీటి నిల్వల ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించామని అన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు.ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు- చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయరహదారులు ప్రారంభించారు.

పేజి 2లో

## సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే 'సమరం' అంటే ఎలా?: రేవంత్‌రెడ్డి



» తెలంగాణ ప్రజలపై ఉద్యోగ సంఘాల సమరమా అని ప్రశ్నించారు.
» ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాలని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేశారు.
» ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని రాజకీయ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు.
» ఉద్యోగ సంఘాలు రాజకీయ పార్టీల కుట్రలో పావులుగా మారవద్దని హితవు పలికారు.

హైదరాబాద్: ప్రభుత్వంపై సమరమే అంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా సమరం చేస్తారు? అని ప్రశ్నించారు. తనను కోసినా సరే.. వచ్చిన ఆదాయానికి మించి ఖర్చు చేయలేనని సీఎం స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. "ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా?మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా?. కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ బకాయిలు పెట్టి వెళ్లారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వం. మనం పాలకులం కాదు.. సేవకులం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే సమరం అంటున్నాయి.

మిగతా 2లో

## కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరు రోడ్డు కనెక్టివిటీ

- హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయి
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి



కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీనే లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో రూ. 3,694.4 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు జరిగాయని, హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయని.. సమయం తగ్గిందని అన్నారు.తెలంగాణలో హైవేల నిర్మాణ పనులకు...కేంద్రం రూ. 1.25 లక్షల కోట్లు- కేటాయించిందని తెలిపారు. క రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. హైవేల విస్తీర్ణం 5 వేల కిలోమీటర్లు దాటిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్కరీతో కలసి ఆయన కాగజ్‌నగర్ సభలో పాల్గొన్నారు.

2లో

## ఎన్నికల సమయంలోనే రాజకీయాలు

### కేంద్ర,రాష్ట్రాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి

### రాజీవ్ రహదారిని మంచిర్యాల వరకు పొడగించాలి


### కాగజ్ నగర్ సభలో కేంద్రమంత్రి బండి సంజయ్




ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉంటాయని... అభివృద్ధి విషయంలో కాదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రాలఅభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రధాని మోదీ నమ్ముతారని అన్నారు. కేంద్రం, రాష్ట్రం కలిసి అభివృద్ధిలో ముందుకు సాగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గత పదేళ్లలో తెలంగాణలో హైవేల విస్తీర్ణం 5,100 కి.మీ.కు చేరుకుందని ఆయన అన్నారు. మంత్రి కోమటిరెడ్డి బోళ మంత్రి..మనసులో ఏమి ఉంచుకోడు.. ఉన్నది ఉన్నట్లు మాట్లాడుతారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మహారాష్ట్ర బార్డర్ లో నేషనల్ హైవేకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్. రూ. 3526 కోట్లతో 95 కిలోమీటర్ల మేర ఫోర్ లైన్స్ నిర్మాణం చేస్తున్నామని చెప్పారు.

2లో

## ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది







**హైదరాబాద్,మే5**

కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని ,ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సీసీఎస్, పీఎఫ్ పైసలు వాడుకున్నారని విమర్శించారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసి గాడితో పడుతున్న సమయంలో ఆర్టీసీ సమ్మె ప్రతిపాదన సరికాదని అన్నారు. సోమవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన వారిలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ టీఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వద్ధామరెడ్డి, ఎన్ఎంయూ జనరల్ సెక్రెటరీ నరేందర్, కార్మిక సంఘ్ జనరల్ సెక్రెటరీ ఎర్ర స్వామి కుమార్ , ఎస్టీఎంయూ జనరల్ సెక్రెటరీ పున్న హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

2లో

## పెరుగుతున్న ఎండలతో జనం బెంబేలు



తెలంగాణలో ఎండల తీవ్రత పెరుగుతోంది. అప్పుడప్పుడు వానలు పడినా ఎండలు మాత్రం తగ్గేదేలే అన్నట్లు దంచికొడుతున్నాయి. రానున్న రోజుల్లో మరింతగా విజృంభిచనున్నట్లు- వాతావరణ శాఖ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండగా.. మే 15 తర్వాత ఎండల తీవ్రత మరింత పెరగనుందని తెలిపింది. ముఖ్యంగా దక్షిణ తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. రానున్న రోజుల్లో ఎండలకు తోడుగా 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని పేర్కొంది. 12 జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని తెలిపింది. ఇక, ఈశాన్య తెలంగాణలో మోస్తరు వర్షాలు పడతాయని అంచనా వేసింది. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో పలు జిల్లాలకు

## మే 7న ఆర్టీసీ సమ్మె..

### హైదరాబాద్‌లో భారీ కవాతు




2లో

## యూరియా అధికంగా వాడి..

### పోషించే భూతల్లిని నాశనం చేయొద్దు: మంత్రి తుమ్మల




2లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం మే 06 2025

# మొక్కలతోనే ఆరోగ్యకర జీవితం...



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
మొక్కలతోనే ఆరోగ్యకర జీవితం లభిస్తుందని ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ పేర్కొన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ ఆవరణలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో కలిసి ట్రాఫిక్ సీఐ మొక్కలను నాటారు. మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని సూచించారు. విష వాయువులను పీల్చుకుని ఆక్సిజన్ ను ఇచ్చి మనిషి ఆయుష్షును పెంచేది మొక్కలే అని ఆయన పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రతిభ పురస్కార అవార్డులు...






**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు అందజేశారు. సోమవారం బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గల లయన్స్ కంటి ఆసుపత్రి ఆడిటోరియంలో పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కులు(558/600) సాధించిన దాత్రిక్ అంకిత, కె.బి.ప్రణీత (546/600), బి.శ్రీజ (545/600), జె.శేషన్క్ (516/600),ఎస్.కె తయ్యబ్,(516/600),జి. శివరాజ్ (504/600) అమ్దాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా మేమొంటోలు అందజేసి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మండల విద్యాధికారి నాగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరం సద్వినియోగం చేసుకోవాలి...

## - మండల విద్యాధికారి నాగయ్య..

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని బోధన్ మండల విద్యాధికారి నాగయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 10 నుండి 25వరకు వరకు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 1వరకు బోధన్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో (జేసీ) ప్రత్యేక వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. శిక్షణ శిబిరంలో కరాటే,యోగా, డ్యాన్స్,మ్యూజిక్,హార్ట్ అండ్ క్రాఫ్ట్ మొదలైన అంశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 1 నుండి 10వ తరగతి చదువుతున్న ఆసక్తి గల విద్యార్థిని,విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల (జేసి) ప్రధానోపాధ్యాయులను నేటి నుండి సంప్రదించాలని మండల విద్యాధికారి సూచించారు.

# సమ్మె నోటీసు అందజేసిన మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
ఈనెల 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె సందర్భంగా మున్సిపల్ కార్మిక సంఘాల (టీయూసిఐ,ఎఐటీయూసి,సిఐటియూ)జేఏసీ ఆధ్వర్యంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ జయ కుమార్ కి నోటీసులు అందజేశారు.ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబులు మాట్లాడుతూ,మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా,కనీస వేతనాలు అమలు కోసం,కనీస పెన్షన్ 9 వేల అమలు కోసం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు.ఈ సమ్మెలో మున్సిపల్ కార్మికులు,డ్రైవర్లు,సిబ్బంది పాల్గొంటారన్నారు.మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని,ఉద్యోగ,ఆరోగ్య భద్రత కల్పించాలని,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కే.భూపతి,కే.రాజేశ్వర్,డి.కిరణ్,ఎన్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

మొదటిపేజీ తరువాయి
ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని, తనకు 13 డాక్టరేట్లు ఉన్నాయని.. తాను ఇంజనీరును కానని, అయినా 13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమస్యలు అర్థం చేసుకునే రోజు వచ్చిందని అన్నారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని అన్నారు. భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం చేస్తామని చెప్పారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మిస్తామన్నారు. నాగపుర్ నుంచి విజయవాడ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టినట్లు- తెలిపారు. జగిత్యాల- కరీంనగర్ హైవే విస్తరణ వేగవంతం చేస్తామని, వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులే దేశాభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ సందర్భంగా అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు నిర్మిస్తున్నాం. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టాం. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నాం. నాగ్‌పుర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టాం. తెలంగాణ-మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుంది. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. జగిత్యాల-కరీంనగర్ హైవే విస్తరణ పనులను త్వరలోనే చేపడతాం. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టాం. అంబర్‌పేట్‌లో నిర్మించిన పైవంతెనను ఇవాళే ప్రారంభించు
కోనున్నాం. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాలి. వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు. స్మార్ట్ సీటీలు కాదు...స్మార్ట్ విలేజ్‌లను తీర్చి దిద్దుతున్నామని చెప్పారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో రెండులక్షల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ కోసం రాబోయే రోజుల్లో లక్ష కోట్లు- ఖర్చు చేస్తామని చెప్పారు. గడ్చిరోలీ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. రైతులు ఆత్మహత్యచేసుకున్న విదర్భలో తాము పనిచేశామని చెప్పారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలన్నారు. వెనుకబడిన జిల్లాలో అభివృద్ధి కోసం మేం పనిచేస్తున్నాం. అమృత్ సరోవర్ పేరుతో నీటి నిల్వలు పెంచుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే మేం నీటి నిల్వలు పెంచేందుకు సిద్ధం. తెలంగాణలో కూడా అలా నీటి సరస్సులను గుర్తిస్తే మేం అభివృద్ధి చేస్తాం అని గడ్కరీ హామీ ఇచ్చారు. మీ సమస్యలను అర్థం చేసుకునే అవకాశం వచ్చింది. రోడ్డు బాగుంటేనే అమెరికా ధనిక దేశం అయింది. తెలంగాణలో కూడా రోడ్లు బాగుంటేనే ధనిక రాష్ట్రం అవుతుందన్నారు. నీరు, ఇంధనం, రవాణా, కమ్యునికేషన్, ఏఐతో ఏ ప్రదేశమైనా అభివృద్ధి జరుగుతోంది. .శ్రీనగర్, జమ్మూలో36 టన్నెల్స్ నిర్మిస్తున్నాం. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం, ఆర్ఎస్ఎస్ లో ఉన్నప్పుడు ఆదివాసీలతో కలిసి పనిచేశాం. యువకులకు ఉద్యోగాలు, రైతులకు మద్దతు ధర దక్కాలి. జగిత్యాల వరంగల్ హైవేకు రూ.1000 కోట్లు- కేటాయించాం అని నితిన్ గడ్కరీ అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపీ గోడం నగేశ్, వంశీ, ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, పాల్వాయి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరు రోడ్డు కనెక్టివిటీ

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా మాటల్ఆడుతూ.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీ-ని పెంచడం మోదీ సర్కార్ లక్ష్యమని అన్నారు. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తీర్ణం 5వేల కి.మీ దాటిందని చెప్పారు. జాతీయ రహదారుల విస్తరణ వల్ల రోడ్డు ప్రమాదాలు, ప్రయాణ సమయం భారీగా తగ్గాయి. రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కేంద్రం అంకితభావంతో పనిచేస్తోంది. దేశవ్యాప్తంగా 7 -టె-క్స్-టైల్ పార్కులు మంజూరు చేస్తే తెలంగాణకు కూడా ఒకటి దక్కింది. రూ.6,330 కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి పరిశ్రమను పునరుద్ధరించుకున్నాం. ఇచ్చిన హామీ ప్రకారం నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు మంజూరు చేశాం. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్‌పోర్టు ప్రారంభించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. దేశంలో 80 కోట్ల మంది పేదలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని మోదీ ప్రభుత్వం అందజేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు.

# మే 7న ఆర్టీసీ సమ్మె..

## హైదరాబాద్‌లో భారీ కవాతు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ఈ నెల 7న సమ్మెకు పిలుపునిచ్చిన తెలంగాణ ఆర్టీసీ జేఏసీ.. సమ్మె సన్నద్ధతలో భాగంగా భారీ ఎత్తున కార్మికులతో కవాతు నిర్వహిస్తోంది. ఆర్టీసీ కళాభవన్ నుంచి ప్రారంభమైన కవాతు.. బస్ భవన్ వరకు కొనసాగనుంది. తమ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, విధిలేని పరిస్థితుల్లో సమ్మె నోటీసులు కూడా ఇచ్చామని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న తెలిపారు. అయినప్పటికి యాజమాన్యం చర్చలకు ఆహ్వానించకపోవడంతో సమ్మె సన్నద్ధతలో భాగంగా కవాతు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆర్టీసీ కార్మికుల కవాతు దృష్ట్యా పోలీసులను భారీగా మోహరించారు.

# కవల శిశువుల మృతి.. ఆస్పత్రి వద్ద బంధువుల ఆందోళన



ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆస్పత్రిలో గర్భవతికి సిజేరియన్ చేయగా.. కవల శిశువులు మృతి చెందారు. అయితే, వైద్యుల నిర్లక్ష్యం వల్లే కవలలు మృతి చెందారని బంధువులు ఆరోపిస్తున్నారు. వీడియో కాల్ ద్వారా నర్సులతో ఆపరేషన్ చేయించారని వాపోతున్నారు. తమకు న్యాయం చేయాలంటూ ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు.

# ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది

మొదటిపేజీ తరువాయి
ఆర్టీసీ సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఆర్టీసీ సంఘాల నేతలు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీ సమస్యలపై ఉద్యోగులు ఎప్పుడైనా తనను కలవవచ్చని.. వారికి తానెప్పుడు అందుబాటులోనే ఉంటానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సమస్యలు పరిష్కరించడానికి తాను, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల కోసం తమ కార్యాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం , ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని..సమస్యలు పరిష్కారమవుతున్నాయని చెప్పారు. సమ్మె చేయొద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వంలో ఆర్టీసీ అభివృద్ధి కోసం 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామని.. ఒక్కరినైనా ఇబ్బంది పెట్టలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు 2013 నుంచి చెల్లించాల్సిన బాండ్ రూ.400 కోట్లు చెల్లించామని తెలిపారు. 2017 ప్రకారం పే స్కేల్ 21 శాతం ఇచ్చామని..సంవత్సరానికి రూ.412 కోట్ల భారం తమ ప్రభుత్వంపై పడుతోందని చెప్పారు. పీఎఫ్ ఆర్గనైజేషన్ సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.1039 కోట్లు చెల్లించామని వెల్లడించారు. నెలవారీ పీఎఫ్ కంట్రిబ్యూషన్ జనవరి-2024 నుంచి క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీఎస్ బకాయిలు ఉద్యోగులకు రూ. 345 కోట్లు- చెల్లించామని అన్నారు. 1500 మందిని కారుణ్య నియామకాల కింద విధుల్లోకి తీసుకున్నామని వివరించారు. తమ ప్రభుత్వం టీజీఎస్ ఆర్టీసీలో 3038 మంది ఉద్యోగులను నియమించనుందని చెప్పారు. కొత్త బస్సులు కొనుగోలు చేశామని, తార్నాక ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీగా మార్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసి కార్మికులు సమ్మెకు పిలుపునివ్వడంతో స్పందించిన మంత్రి పొన్నం.. సమ్మె చేయొద్దని, చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఆర్టీసి సమస్యలను ఎప్పుడైనా ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. సమస్యలు వినడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. ఆర్టీసి పరిరక్షణ, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు.
కాగా, తెలంగాణ వ్యాప్తంగా మే 7 నుండి ఆర్టీసి కార్మికుల నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఆర్టీసి పరిరక్షణ, విలీన పక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ.. మే 6 అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ కానున్నట్లు కార్మికులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరిపేందుకు ప్రయత్నిస్తోంది.

# ఎన్నికల సమయంలోనే రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి
ఆదిలాబాద్ అనగానే వెనుబడిన అనే అపోహ ఉండేది కానీ.. ఆదిలాబాద్ లో రోడ్లను అభివృద్ధి చేశామన్నారు. అయితే ఆదిలాబాద్‌ను వెనకబడేశారని అన్నారు. గత పాలకులకు ఈ జిల్లాను పట్టించుకోలేదని అన్నారు. తెలంగాణ రాకముందు 2500కి.మీ రహదారులు హైవే ఉండేది. బీజేపీ అధికారంలోకి వచ్చాక 5100 కి.మీ నేషనల్ హైవేలు నిర్మించాం. దేశంలోని జాతీయరహాదారుల కోసం లక్షా 20 వేల కోట్లు- కేటాయించాం. తెలంగాణకు కేంద్రం రూ. 12 లక్షల కోట్లు కేటాయించింది. రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలి. అన్ని రాష్ట్రాలు
అభివృద్ధి చెందితేనే దేశం విశ్వ గురువు అవుతుంది. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేసేందుకు కేంద్రం సిద్ధం. హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే రహదారులు సరిగా లేవు. రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా నిర్మించేందుకు కేంద్రం రెడీగా ఉంది. రాజీవ్ రహదారి నిర్మించిన కాంట్రాక్టర్ సమస్యను పరిష్కరించాలి. రాజీవ్ రహదారిని మంచిర్యాల వరకు పొడించాలని కోమటిరెడ్డిని కోరారు.
నితిన్ గడ్కరీ ఎవరు ఏది అడిగినా ఇస్తారని బండి సంజయ్ అన్నారు.

# యూరియా అధికంగా వాడి..

## పోషించే భూతల్లిని నాశనం చేయొద్దు: మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: వ్యవసాయంలో మరిన్ని మార్పులు రావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వికారాబాద్ జిల్లా ధరూర్‌లో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వరి సాగులోనూ పాక్షికంగా ఆరుతడి విధానం పాటించాలన్నారు. పురుగు మందులు, యూరియా వాడకం బాగా తగ్గించాలని సూచించారు. యూరియా అధికంగా వాడి.. మనల్ని పోషించే భూతల్లిని నాశనం చేయొద్దని పేర్కొన్నారు.
"ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తోంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో దీని సాగు పెరగాలి. ఇప్పుడు అన్ని జిల్లాల్లో ఈ పంట సాగుకు అనుమతి ఉంది. ఆయిల్‌పామ్‌లో మూడేళ్ల పాటు అంతర పంటలు కూడా వేసుకోవచ్చు. గతంలో ఈ పంట దిగుబడి ఆరేళ్లకు వచ్చేది.. ఇప్పుడు మూడేళ్లకే వస్తోంది. దీని సాగుతో నెలకు రెండుసార్లు జీతం వచ్చినట్లు రైతులకు ఆదాయం వస్తుంది. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్లీ పునరుద్ధరించనుంది. ఖజానా ఖాళీగా ఉండటం వల్ల కొన్ని ఆలస్యం అవుతున్నాయి" అని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే 'సమరం' అంటే ఎలా?: రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
ప్రజలు కష్టాల్లో ఉంటే అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాలపై లేదా? సమస్య ఉంటే చర్చించుకుందాని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా.
ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయి. వారి కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. ఉద్యోగ సంఘాలు బాధ్యత మరిస్తే సమాజం సహించదు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు. కానీ, ఎక్కడా అప్పు పుట్టట్లేదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది.. స్వీయ నియంత్రణే పరిష్కారం. ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబం పరువును బజారున పడేయొద్దు. ఇప్పుడు కావాల్సింది సమరం కాదు.. సమయస్ఫూర్తి, సంయమనం. తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్దాం." అని రేవంత్‌రెడ్డి అన్నారు.
సరిహద్దుల్లో సైనికుల్లా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయి కాబట్టే.. తెలంగాణ రాష్ట్రం ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించగలుగుతోందన్నారు. విధినిర్వహణలో చనిపోయిన పోలీసుల కుటుంబాలకు భరోసా ఇస్తున్నామని చెప్పారు.

# భార్య జీవితంలో సగం కాదు,సంపూర్ణం - ఆమె అర్ధాంగి కాదు మన సర్వాంగి

మర్రి శంకరయ్య, హైద్రాబాద్



• బాత్రూమ్ లో నుండి " ఏమండి"
అని పిలిచిందంటే
బొద్దింకని కొట్టాలని అర్ధం.

• రెస్టారెంట్ లో తిన్నాక " ఏమండీ"
అని పిలిచిందంటే
బిల్లు కట్టమని అర్ధం.

• కళ్యాణమండపంలో " ఏమండీ"
అని పిలిచిందంటే
తెలిసినవారొచ్చారని అర్ధం.

• బట్టల షాపులో " ఏమండీ"
అని పిలిచిందంటే
వెతుకుతున్న చీర లభించిందని అర్ధం.

• బండిలో వెళ్ళేటపుడు " ఏమండీ"
అని పిలిచిందంటే
పూలు కొనాలని అర్ధం..

• హాస్పిటల్ కి వెళ్ళినపుడు " ఏమండీ "
అని పిలిచిందంటే
డాక్టర్ తో మీరూ మాట్లాడడానికి రండి
అని అర్ధం.

• వాకిట్లోకి వచ్చి బయట చూసి " ఏమండీ"
అని పిలిచిందంటే
తెలియనివారెవరో వచ్చారని అర్ధం.

• బీరువా ముందు నిలబడి " ఏమండీ"
అని పిలిచిందంటే
డబ్బు కావాలని అర్ధం.

• డైనింగ్ టేబుల్ దగ్గర నిలబడి " ఏమండీ "
అని పిలిచిందంటే
భోజనానికి రమ్మని అర్ధం.

• భోజనం చేసేటపుడు " ఏమండీ"
అని పిలిచిందంటే
భోజనం టేస్ట్ గురించి అడిగిందని అర్ధం.

• అద్ధం ముందు నిలబడి " ఏమండీ"
అని పిలిచిందంటే
ఈ చీరలో తనెలా ఉందో చెప్పమని అర్ధం.

• నడిచేటపుడు " ఏమండి "
అని పిలిచిందంటే
వేలు పట్టుకుని నడవమని అర్ధం.

• అను నిత్యం తనతో ఎన్ని చెప్పినా తను చివరి శ్వాస తీసుకునేటపుడు " ఏమండీ"
అని పిలిచిందంటే
నీతో పాటు కలిసుండాలని, నిన్ను ఒంటరి చేసి పోలేనని చెబుతుందని అర్ధం.

**• అను నిత్యం ఏమండీ అంటూ చంపేస్తుందని అపార్ధం చేసుకోవడం కాదు అర్ధం చేసుకుని మసులుకోవడంలోనే అనంతమైన ఆనందం, అలౌకికానందం ఉందని గుర్తిస్తే జీవితం సంతోషమయం అవుతుంది**

భార్య మనసు ఎప్పుడూ మూగది అని భావించాలి. ఆ మూగ మనసుకు కూడా భాష ఉంది.
ఆ మూగ భాష చెవులుండే మనసుకే వినిపిస్తుంది.
ఆమె ఎద మీద ఎదబెట్టి సొదలన్నీ వినాలి.
ఆ మూగ భాష విని బతుకును ఇంపుగా దిద్దుకోవాలి.
భార్యాభర్తలది ఎన్నెన్నో జన్మల బంధం.
ఆ ఇద్దరు తప్ప ఇంకెవరూ అర్ధం చేసుకోలేని భాష వారిద్దరి స్వంతం.
ముద్దబంతి పువ్వులు .. మూగకళ్ళ ఊసులు వారివి.ఎనక జనమ బాసలు వారివి.
ఈ భాష, బాసలు అందరూ తెలుసుకోవాలి.

# మోడల్ స్కూల్, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభం

– మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇల్లెందుల ప్రభాకర్

**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ప్రవేశ దరకాస్తు లు ప్రారంభం అయిన్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇల్లెందుల ప్రభాకర్ సోమవారం తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతు ఈనెల 5 నుండి 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే వారికి



మోడల్ స్కూల్ మరియు ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

అవకాశం ఉందని కళాశాలలో ఎంపిసి, బైపిసి, సిఇసి,ఎంఇసి గ్రుపులలో ఇంగ్లీషు మీడియం లో ప్రతి గ్రూపుకు 40 సీట్లు చొప్పున మొత్తం 160 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అలాగే అమ్మాయిలకి అవకాశాన్ని బట్టి హాస్టల్ సౌకర్యం కూడా కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.అలాగే ఉచిత పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్, స్కాలర్ షిప్ వంటి ఇతర సౌకర్యాలు కూడా ఉన్నాయని, అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకుని, నాణ్యమైన ఉచిత విద్యను పొందాలని తెలియజేసారు.ఇంకా ఇతర సందేహాలకు నేరుగా కళాశాలలో సంప్రదించ వచ్చునని ప్రిన్సిపాల్ పెర్కోన్నారు.

# కల్యాణలక్ష్మి, CMRF చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్

– ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ఇబ్రహీంపట్నం మండలంలోని అయా గ్రామాలకు చెందిన కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు.రూపాయలు 34 లక్షల 3 వేల 944 రూపాయలను, 34 మందికీ కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు అందించారు.మరియు సి.


చెక్కు లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

యం.ఆర్.యఫ్ క్రింద 4 లక్షల 36వేల రూపాయల చెక్కులను 12 మంది లబ్ధిదారులకు అందజేశారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్రీ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు,విండో చైర్మన్ బద్దం గోపీ, మాజీ వైస్ ఎంపిపి నోముల లక్ష్మరెడ్డి, నాయకులు నేమూరి సత్యనారాయణ, కంఠం రమేష్,సున్నం సత్యం, అసతి పెద్ద రాజం,ఎలేటి చిన్న రెడ్డి,అలిశెట్టి మెహన్,సున్నం దశరథం తో పాటు పలువురు మహిళలు,ప్రముఖులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కుల గణన చేపట్టడంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఆలోచన విధానానికి నిదర్శనం -ఎమ్మెల్యే టిఆర్ఆర్

వికారాబాద్ జిల్లా పరిగి పట్టణం ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి నివాసంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతో పాటు కులగణన చేపడతాం అని కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడం జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున స్వాగతిస్తున్నామని తెలిపారు.లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేసి దేశంలో కోట్లాది మంది ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కులగణన చేపట్టి, బీసీ రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారని తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి కులగణన చేపట్టి అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్లు బిల్లు ఆమోదం తెలిపి కేంద్రానికి పంపారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కేంద్ర ప్రభుత్వం కులగనన ఎప్పటి నుంచి చేపడుతుందని అదేవిధంగా అనగారిన అన్ని వర్గాలకు న్యాయం చేకూరే విధంగా కులగణన చేపట్టాలని, మైనారిటీలలో ఉన్న వెనుకబడిన వర్గాలను గుర్తించి బీసీలుగా గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి కులగనన ను ఆదర్శంగా తీసుకొని కులగన
న చేపట్టాలని తెలిపారు. వికారాబాద్ పట్టణంలో ఏడవ తేదీన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అందరూ తరలిరండి అని తెలిపారు ఈ నెల 7 వ తేదీన ఉదయం 11 గంటలకు వికారాబాద్ పట్టణ కేంద్రంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు.ఎన్నెపల్లి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం,మధ్యాహ్నం మూడు గంటలకు వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మీటింగ్ జిల్లా కేంద్రంలో సత్యభారతి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం పార్టీ సంస్థాగత మార్పులు గ్రామ స్థాయి వరకు పార్టీని బలపరిచడమే ప్రధాన లక్ష్యంగా ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కమిటీ మీటింగ్ తర్వాత అసెంబ్లీ అవగాహన సదస్సు, మండల అవగాహన సదస్సు కార్యక్రమాలు చేపట్టి పార్టీ కార్యకర్తలకు నాయకులకు పార్టీ బలోపేతం గురించి దిశానిర్దేశం చేస్తామని తెలిపారు.కావున ఏడవ తేదీ రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పై కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ ఏ అధ్యక్షులు పార్థసారథి పంతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశు రాం రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ ,దోమ మండల అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ సత్యనారాయణ, రాఘవేందర్ రెడ్డి,బంగ్లా యాదయ్య గౌడ్,కుడుముల వెంకటేష్,జి. నరేందర్, రమేష్ గౌడ్, శశిధర్ రెడ్డి, పాలాది శ్రీనివాస్,ఆరిఫ్ పటేల్, రవీందర్, పులిందర్, మహేష్, బుర్కని బాలు, సుధాకర్, మంచన్పల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రాంతం నుండి జాతీయస్థాయి అవార్డు దాకా కృష్ణవేణి ప్రభంజనం




కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

రామగుండం పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖని పట్టణంలోని ప్రజల, పోషకుల ఆదరాభిమానాలతో ముందుకు సాగుతున్న మన కృష్ణవేణి పాఠశాలలు ఈ విద్యా సంవత్సరం 2025కు గాను లీడ్ ఎక్సలెన్స్ సౌజన్యంతో నిర్వహించిన జాతీయ స్థాయి లీడ్ శిక్ష అవార్డ్ (నేషనల్ నేడు శిక్ష అవార్డు)ను దేశంలోని 8500 లకు పైగా పాఠశాలలు పాల్గొన్నాయి. అందులో భాగంగా గోదావరిఖని కృష్ణవేణి పాఠశాలలు జాతీయస్థాయి అవార్డు సాధించింది. కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి విద్యా విధానంలో చోటు చేసుకునే మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటికి అనుకూలంగా కృషి, ప్రోత్సాహకాన్ని అందించే పాఠశాల కావున శనివారం రాష్ట్ర రాజధాని హైదరాబాదు గచ్చిబౌలిలోని లీ మెరిడియల్ బ్లాంకెట్ హాల్ లో నేషనల్ లెవెల్ శిక్ష అవార్డును లీడ్ ఫౌండర్, సిఈఓ సుమిత్ చేతులమీదుగా అందుకోవడం చాలా సంతోషకరం అన్నారు. ఇలాంటి గొప్ప విజయాలను కృష్ణవేణి విద్యాసంస్థలు మరెన్నో సాధించాలని మనసారా ఆకాంక్షించారు.

# లైబ్రరీకీ రూ.50 వేల విలువచేసే పుస్తకాలు అందజేత



కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

జీనియస్ పబ్లికేషన్స్ అధినేత రఘు దేపాక వారి కుమారుడు, కూతురు అన్నప్రాసన కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక గోదావరిఖని ప్రభుత్వ లైబ్రరీలో గ్రూప్స్ మరియు ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న స్థానిక నిరుద్యోగ యువత కోసం రూ.50 వేల విలువచేసే పుస్తకాలను లైబ్రరీకీ ఉచితంగా అందచేశారు. ఈ సందర్బంగా రఘు దేపాక మాట్లాడుతూ అందరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు. వీలైతే ఇంకా పుస్తకాలు మరిన్నీ పుస్తకాలు అందచేస్తానని తెలిపారు. సీనియర్ పాఠకుడు, సామాజిక వేత్త గడ్డం మధు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జీనియస్ పబ్లికేషన్ ఫౌండర్ రఘు దేపాక, సుఖేష్ గౌడ్, నదీమ్ (ఎకానమీ ఫ్యాకల్టీ), విష్ణు (కరెంట్ ఎఫైర్స్ మల్టీమీడియా ఫాకల్టీ), గ్రూప్ 2 ర్యాంకర్ ధన్ సింగ్ రాథోడ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఈర్ల రమేష్, గడ్డం మధు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా గడ్డం మధు, పాఠకులు జీనియస్ పబ్లికేషన్స్ అధినేత రఘు దీపాకనీ ఘనంగా సన్మానించారు.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మే 19న శబరిమలను సందర్శించనున్నారు

**కరపత్రం ప్రతినిధి మే 5**



భారత అధ్యక్షురాలు ద్రౌపది ముర్ము , రెండు రోజుల కేరళ పర్యటనలో భాగంగా మే 19న శబరిమల శ్రీ అయ్యప్ప ఆలయాన్ని సందర్శించనున్నారు. ఆమె రాష్ట్ర పర్యటన మే 18 - 19 తేదీలలో జరగనుంది.రాష్ట్రపతి మే 18 న స్థానిక కళాశాలలో జరిగే కార్యక్రమంలో పాల్గొనడానికి కొట్టాయం జిల్లాకు చేరుకుంటారు. ఆ మరుసటి రోజు , మే 19 న ఆమె ఎడవం మాస పూజల ముగింపు రోజున ప్రార్థనలు చేయడానికి శబరిమల శ్రీ అయ్యప్ప ఆలయాన్ని సందర్శిస్తారు.దక్షిణ భారతదేశంలోని అత్యంత పవిత్రమైన తీర్థయాత్రలలో ఒకటైన శబరిమల రాష్ట్రపతి పర్యటనను ఒక ముఖ్యమైన సంజ్ఞగా భావిస్తున్నారు. ఇది దేశ ఆధ్యాత్మిక సాంస్కృతిక వారసత్వాన్ని నొక్కి చెబుతుంది. సందర్శన సజావుగా జరిగేలా భద్రతా ఏర్పాట్లు మరియు ప్రోటోకాల్ చర్యలు అమలులో ఉన్నాయి.పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అధ్యక్షురాలు ముర్ము ఆలయాన్ని సందర్శించడం ఇదే తొలిసారి , శబరిమల మతపరమైన మరియు సాంస్కృతిక ప్రాముఖ్యత దృష్ట్యా ఇది జాతీయ దృష్టిని ఆకర్షిస్తుందని భావిస్తున్నారు.

# తండ్రి వియోగం.. స్నేహితుల ఆర్థిక సహాయం

**కరపత్రంకర్ భూపాలపల్లి జిల్లా: మొగులపల్లి మే 5**



మొట్లపల్లి గ్రామంలో వడదెబ్బతో మృతి చెందిన మిర్పురి రాజయ్య రోజువారి కూలీకి వెళ్లి తిరిగి ఇంటికి చేరుకున్న కొంత సమయానికి అపస్మారక స్థితికి చేరుకొని వడదెబ్బతో గతవారం మృతి చెందడం జరిగినది. రాజయ్యకు ఇద్దరు కుమారులు ఒక కూతురు కలదు. పెద్ద కుమారుడైన మిర్పురి కిరణ్ యొక్క చిన్ననాటి స్నేహితులు ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగినది, అదేవిధంగా వారి కి తోచిన కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది. స్నేహానికి విలువ ఇచ్చి తోటి స్నేహితుడికి చేదోడు వాదోడుగా ఉండడంతో పలువురు అభినందించడం జరిగింది.

# నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు:: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- మే 5 నుంచి మే 19 వరకు ఎలిగేడు మండలంలో రెవెన్యూ సంస్థల నిర్వహణ
- నిర్ణయిత సమయంలో యువ వికాసం అర్హుల ఎంపిక
- చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం
- మే 10 వరకు ఇందిరమ్మ ఇండ్ల తుది లబ్ధిదారుల జాబితా ఎంపిక
- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై పత్రిక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

ప్రభుత్వ జారీచేసిన నిబంధనలో ప్రకారం ప్రాధాన్యత కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.

సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై పత్రిక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం పై సుల్తానాబాద్ మండలం మినహా అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, ధరణి చట్టం, భూ భారతి చట్టం మధ్య వ్యత్యాసాలను స్పష్టంగా రైతులకు వివరించామని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దపెల్లి జిల్లాలో మే ఐదు నుంచి మే 19 వరకు వెలిగేడు మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ భారతి చట్టం క్రింద భూ



సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తులను పూర్తిస్థాయిలో జూన్ 2 వరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

కోర్టు కేసుల సమస్యలు, కుటుంబ వివాదాల సమస్యలు మినహాయించి మిగిలిన అన్ని రకాల సమస్యలను భూ భారతి చట్టం వినియోగించి పరిష్కరిస్తామని అన్నారు. ప్రతిరోజు రెవెన్యూ సదస్సులో ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయో సమగ్ర రికార్డు నిర్వహిస్తున్నామని, ఆర్ఎస్ఆర్, అసైన్మెంట్ సమస్యలు, సాధా బైనామా దరఖాస్తులు, పార్ – బీ సమస్యలు, ఇతర వివిధ రకాల భూ సమస్యలను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.

రాజీవ్ యువ వికాసం పథకం కింద మన జిల్లాలో ఆన్ లైన్ %ఆ% ఆఫ్ లైన్ మొత్తం కలిపి సుమారు 47 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం కొంత మేర సబ్సిడీ, బ్యాంకు బ్యాంకు లింకేజీ కలిపి యువ వికాసం యూనిట్ గ్రౌండ్ చేయాల్సి ఉంటుందని, ఎన్.పి.ఏ ఉన్న దరఖాస్తుదారులు, సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్న దరఖాస్తుదారులను, గత ఐదు సంవత్సరాలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ కార్పొరేషన్ల నుంచి యూనిట్లు పొందిన దరఖాస్తులను ముందుగా మినహాయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

మన దగ్గర పట్టణ ప్రాంతాలలో అధికంగా దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో గా దరఖాస్తుల ధ్రువీకరణ పూర్తి చేస్తామని, రాష్ట్రం నుంచి జిల్లాకు యువ వికాసం నిధుల కేటాయింపు జరగగానే మండలాల వారీగా కేటాయింపులు చేసి అర్హుల తుది జాబితా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తయారు చేస్తామని అన్నారు

గత వాన కాలం ఎటువంటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామని, అదేవిధంగా యాసంగి పంట కొనుగోలుకు పట్టిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. యాసంగి పంట సీజన్ లో పెద్దపెల్లి జిల్లాలో 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 334 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 13 వేల 573 రైతుల నుంచి 240 కోట్ల విలువ చేసే లక్షా 6 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, రైతులకు 154 కోట్ల ధాన్యం డబ్బులు చెల్లించామని కలెక్టర్ తెలిపారు.

సన్న రకం ధాన్యం కొనుగోలు లో ఉన్న సమస్యలను పరిష్కరించామని, ఇప్పటివరకు ఐదువేల మెట్రిక్ టన్నుల సన్న రకం దానం కొనుగోలు చేశామని అన్నారు. జిల్లాలో ఎటువంటి డిఫాల్ట్ లేని 105 రైస్ మిల్లులకు ముందుగా ధాన్యం కేటాయింపులు చేశామని , రైస్ మిల్లర్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ జరిగేలా చూస్తున్నామని అన్నారు.

గత వాన కాలంలో ఒకేరోజు 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే ప్రస్తుతం రెగ్యులర్ గా 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతుందని, యాసంగి పంటలో ఉత్పత్తి బాగా వచ్చినందున కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం వస్తుందని, నాణ్యత ప్రమాణాలు ఉన్న చివరి గింజ వరకు ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు.

కొనుగోలు కేంద్రాల వద్ద వాహనాల కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, అవసరమైన హమాలీలను అదనంగా బీహార్ నుంచి రప్పించామని అన్నారు. అకాల వర్షాలు కురిస్తే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.

పెద్దపెల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 1940 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 700 ఇండ్లు గ్రౌండ్ చేసామని, బేస్మెంట్ వరకు పూర్తి చేసుకున్న 150 ఇండ్లకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, ప్రతి సోమవారం ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి ప్రకారం నిధులు విడుదల అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు.

మే 10, 2025 వరకు జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున ( పైలెట్ ప్రాజెక్టులో మంజూరు చేసిన మినహాయించి) లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసి అందించిన లబ్ధిదారుల జాబితాను అధికారులు మరోసారి వెరిఫై చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

ఇందిరమ్మ కమిటీ అందించిన జాబితాలో ఎక్కడైనా అనర్హులు ఉంటే వారిని తొలగించి వారి స్థానంలో అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన దరఖాస్తుల ధ్రువీకరణ తర్వాత జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదంతో మంజూరు పత్రాలు పంపిణీ చేసి గ్రౌండ్ చేస్తామని కలెక్టర్ తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు ఎక్కడైనా అనర్హులకు కేటాయించినట్లు తెలిస్తే వెంటనే వాటిని రద్దు చేసే అధికారం జిల్లా యంత్రాంగానికి ప్రభుత్వం కేటాయించిందని, ఎక్కడైనా ఎవరైనా అనర్హులకు ఇండ్లు మంజూరు అయితే అధికారులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు పర్యవేక్షించేందుకు ప్రతి మండలానికి ప్రభుత్వం అసిస్టెంట్ ఇంజనీరు కేటాయిస్తుందని కలెక్టర్ తెలిపారు.

అనంతరం పాత్రికేయులు అడిగిన వివిధ ప్రశ్నలకు సందేహాలకు కలెక్టర్ సమాధానం అందించారు.

ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఆసుపత్రిలో డీఎన్‌బీ పీజీ మెడికల్ కోర్సులు

- మూడు విభాగాల్లో 7 సీట్ల మంజూరు

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

హైదరాబాద్ తార్నాకలోని టీజీఎస్ఆర్టీసీ ఆసుపత్రిలో డిప్లొమేట్ ఆఫ్ నేషనల్ బోర్డ్ (డిఎన్‌బి) పీజీ మెడికల్ కోర్సులకు అనుమతి లభించింది. మూడు విభాగాల్లో ఏడు సీట్లను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్(ఎన్‌బీఈఎంఎస్) మంజూరు చేసింది.డీఎన్‌బీ పీజీ మెడికల్ కోర్సులకు అనుమతి కోరుతూ ఎన్‌బీఈఎంఎస్‌కు టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం దరఖాస్తు చేసింది. ఆర్టీసీ ఉద్యోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించేందుకు తమ ఆసుపత్రిలో పీజీ మెడికల్ కోర్సులకు అక్రిడిటేషన్ ఇవ్వాలని ప్రతిపాదించింది. ఈ దరఖాస్తును సమగ్రంగా పరిశీలించిన ఎన్‌బీఈఎంఎస్.. జనరల్ మెడిసిన్ 3 సీట్లను, జనరల్ సర్జరీ 2 సీట్లను, ఆర్థోపెడిక్ సర్జరీ 2 సీట్లను మంజూరు చేసింది.

3 సంవత్సరాల పీజీ కోర్సులకు నీట్ ఆధారంగా, 2 సంవత్సవాల



డిప్లొమా కోర్సులకు డీఎన్‌బీ-పీడీసీఈటీ ద్వారా ప్రవేశాలు జరుగుతాయి. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఈ కోర్సులు ప్రారంభం కానున్నాయి.

తార్నాక ఆసుపత్రిలో డీఎన్‌బీ పీజీ మెడికల్ కోర్సులకు అనుమతి లభించడంపై టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ డీఎన్‌బీ పీజీ కోర్సులకు అనుమతి లభించడంతో ఆసుపత్రిలో వైద్య సేవలు మరింతగా బలోపేతమవుతాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కోర్సుల వల్ల నాణ్యమైన వైద్యులు ఆసుపత్రిలో ప్రాక్టిస్ చేస్తారని, ఇది ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. సిబ్బందికి మెరుగైన వైద్యం అందించేందుకు తార్నాక ఆస్పతిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం తీర్చిదిద్దిందని గుర్తు చేశారు. ఉద్యోగులకు మెరుగైన వైద్యసేవలను అందించి సంపూర్ణ ఆరోగ్య ఆర్టీసీగా మార్చేందుకు యాజమాన్యం కృతనిశ్చయంతో ఉందని వివరించారు.

డీఎన్‌బీ పీజీ మెడికల్ కోర్సులకు అనుమతి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శ్రీనివాస్, మాజీ ఓఎస్‌డీ డాక్టర్ సైది రెడ్డి, డాక్టర్లు సుస్మిత, ప్రమోద్ కుమార్, ప్రదీప్ కుమార్, రాజ్ కుమార్ లను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్ లో సోమవారం ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి వారిని ఎండీ వీసీ సజ్జనర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈడీ మునిశేఖర్, సీపీఎం ఉషాదేవి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శైలజామూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ప్రపంచ స్థాయి పోటీల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు.

తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటా పరిచయం చేసేందుకు ఉపయోగపడే మిస్ వరల్డ్ 2025 వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారికి ఆతిథ్యమివ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

పోటీదారులతో పాటు దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజికి దాదాపు మూడు వేల మంది మీడియా ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. వివిధ దేశాల నుంచి పోటీలకు వచ్చే వారిని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలని, పోటీలు పూర్తయ్యేంత వరకు ఎక్కగా చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లు ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. పర్యాటక శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, అధికారులందరూ సమర్థంగా తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు.

మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, డీజీపీ జితేందర్, సిటీ పోలీస్ కమిషనర్




సీవీ ఆనంద్, రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్బాబు, ఏడీజీపీ స్టీఫెన్ రవీంద్రతో పాటు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మే 10 నుంచి 31వ తేదీ వరకు వరుసగా జరిగే కార్యక్రమాల షెడ్యూలుకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యక్రమానికి ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు.

మే 10వ తేదీన సాయంత్రం హైదరాబాద్లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ ప్రారంభోత్సవం నుంచీ 31వ తేదీన జరిగే గ్రాండ్ ఫినాలే వరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

హైదరాబాద్ లోని చార్మినార్?, లాడ్ బజార్?తో పాటు తెలంగాణ తల్లి, సెక్రెటేరియట్?తో పాటు రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాంతాలను మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించనున్న నేపథ్యంలో, అవసరమైన రవాణా, వసతులు కల్పించాలన్నారు. అక్కడ భద్రత కట్టుదిట్టంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనుకోని అవాంఛనీయ పరిస్థితులు తలెత్తినా వాటిని అధిగమించే ప్రత్యామ్నాయ ప్రణాళికలను అధికారులు రూపొందించుకోవాలని ఆదేశించారు.

మహిళా సాధికారతను చాటిచెప్పేలా రాష్ట్రంలో ఐకేపీ మహిళలు నిర్వహిస్తున్న ద్వాక్రా బజార్ సందర్శనతో పాటు, ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ సెమీఫైనల్స్ తిలకించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.

హైదరాబాద్?లో మిస్ వరల్డ్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ఈదురు గాలులు, వర్షాలు వచ్చినా గ్రేటర్ సిటీ పరిధిలో ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్ఎంసీతో పాటు హైడ్రా విభాగాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మిస్ వరల్డ్ కు వచ్చే విదేశీ అతిథులు బస చేసే హోటళ్లతో పాటు గచ్చిబౌలి స్టేడియం, చార్మినార్, లాడ్ బజార్, చౌమహల్లా ప్యాలెస్, సెక్రెటేరియట్ పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు.

రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ రంగాల్లో ప్రముఖులను ప్రభుత్వం తరపున మిస్ వరల్డ్ 2025 ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, బీసీ, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, కస్తూరిబా పాఠశాలలకు చెందిన విద్యార్థులను కూడా ఒకరోజు మిస్ వరల్డ్ వేడుకలు చూపించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

వేడుకలు జరిగే రోజుల్లో హైదరాబాద్ అంతటా మిస్ వరల్డ్ సందడి కనిపించేలా తోరణాలు, లైటింగ్, హోర్డింగ్ లతో పాటు సిటీలోని ముఖ్యమైన జంక్షన్లు, చారిత్రక ప్రదేశాలను అందంగా అలంకరించాలని అన్నారు.


## మందమర్రిలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (%ఙుజ%) ని సందర్శించిన ఎంపీ వంశీకృష్ణ

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంచిర్యాల జిల్లా కలెక్టర్ గారితో కలిసి మందమర్రిలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ATC) ని సోమవారం రోజున సందర్శించారు.

సెంటర్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ముఖాముఖి చర్చలు జరిపారు.

విద్యార్థుల అవసరాలు, సమస్యలు, కేంద్రంలోని ప్రత్యేకతలను ఎంపీ



సమీక్షించారు.

టెక్నికల్ శిక్షణ, ఉపకరణాల అందుబాటుపై అధికారులు ఇచ్చిన వివరాలను పరిశీలించారు.

విద్యార్థుల అభ్యున్నతికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు ముందుంటానని ఎంపీ హామీ ఇచ్చారు.

గ్రామీణ యువతకు ఆధునిక శిక్షణ అందించడంలో ATCకీలక పాత్ర పోషిస్తోందన్నారు.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో మరింత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ మార్గదర్శకాలు రూపుదిద్దుతాయని తెలిపారు.

ఈ సందర్శనలో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణలోని ప్రజాపాలన - ప్రభుత్వ విధానాలు, పథకాలు ఆదర్శంగా నిలుస్తున్నాయి : వియత్నంలోని అంతర్జాతీయ సదస్సులో వివరించిన ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్




కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

సుస్థిర అభివృద్ధి, విధానాలు, అనే అంశంపై వియత్నంలోని నామ్ డాంగ్ లో జరుగుతున్న అంతర్జాతీయ రాజకీయ శిక్షణా కార్యక్రమంలో ఐదో రోజు... కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు, తెలంగాణలో ప్రజా పాలన, ప్రభుత్వ పథకాలు అనే అంశంపై భారత ప్రతినిధిగా ప్రసంగించిన ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్.

ఐదు రోజులుగా జరుగుతున్న ఈ అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమంలో 13 దేశాల నుంచి ప్రతి నిధులు పాల్గొంటున్నారు.

ఈ శిక్షణా సదస్సుకు భారత్ నుంచి ప్రతి నిధులుగా ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్, బూసా అనులేఖ హాజరయ్యారు.

## నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం



కిరణ్ చిట్యాల,కరపత్రం ప్రతినిధి

పార్టీ సంస్థాగత నియామకాల కోసం ాఱఅఎఎ, జూఎఎ ఆదేశాలు మేరకు, రాష్ట్ర ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ సూచనలతో.... నిజామాబాద్ జిల్లా, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఈ రోజు (5 మే 2025) రోజున ఖచీ= +ఖతీనవఅ లో నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశానికి pcc పరిశీలకులు GCC చైర్మన్ కొట్నాక్ తిరుపతి, MLA భూపతి రెడ్డి, DCC అధ్యక్షులు మోహన్ రెడ్డి, నియోజవర్గ నాయకులు, బ్లాక్, మండల, గ్రామ శాఖల బాధ్యులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు... వివిధ స్థాయిల్లో పదవుల నియామకం కోసం ఆశావహుల నుంచి జాబితాను, వివరాలను సేకరించడం జరిగింది.

## కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు



కిరణ్ చిట్యాల,కరపత్రం ప్రతినిధి

మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కారల్ మార్క్స్ 207వ జయంతి సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్లోసోమవారం రోజున కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఈటి నరసింహ,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శాసనమండలి సభ్యులు కామ్రేడ్ నెల్లికంటి సత్యం అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మర్రి శ్రీమన్, సిపిఐ రాష్ట్ర కార్యాలయం కార్యదర్శి గోవింద రావు, బోయ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

## ఎం.జె.పి పాఠశాలలో రూ.85 లక్షలతో డైనింగ్ హాల్ నిర్మాణం



చిలమత్తూరు మండలంలోని టేకులోడు ఎం.జె.పి గురుకుల పాఠశాలలో రూ.85 లక్షల సి.ఎస్.ఆర్ నిధులతో నిర్మించనున్న డైనింగ్ హాల్‌కు భూమిపూజ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, వసుంధర దేవి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగానే సత్యప్రసాద్ పాల్గొన్నారు.ఆర్డిటి సంస్థ సహకారంతో జరుగుతున్న ఈ ప్రాజెక్టు గ్రామ విద్యార్థులకు మేలు కలిగించనుందని వారు తెలిపారు.